మహబూబ్‌నగర్

వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మొదటి దశ స్వీయ గణనను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

జన గణన షురూ..

- జిల్లా కేంద్రంలో స్టేడియం గ్రౌండ్ వద్ద స్వీయ గణనను లాంఛనంగా ప్రారంభించిన ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన
- జనాభా గణన స్వీయ గణనలో ప్రజలు 100 శాతం భాగస్వామ్యం కావాలి : ప్రభుత్వ విప్ యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: జిల్లాలో జనాభా గణన 2027 లో భాగంగా మొదటి దశ హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన జిల్లాలో ప్రారంభమైంది. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా, జిల్లా స్పోర్ట్స్ స్టేడియం కమాన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి జనాభా గణన 2027 భాగమైన మొదటి దశ సెల్ఫ్ ఎన్యూమరేషన్" (స్వీయ గణన) కార్యక్రమాన్ని లాంఛనంగా వారు ప్రారంభించారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్వీయ గణనలో భాగంగా టాబ్ ద్వారా వివరాలను సెన్సస్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రజల నుద్దేశించి ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2011సంవత్సరం తర్వాత 2021లో నిర్వహించాల్సిన జనాభా గణన కరోనా కారణంగా నిలిచిపోయిందని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సెన్సస్2027ను ప్రారంభించాయని తెలిపారు. మొదటిసారిగా జనాభా గణన డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగుతున్న మొదటి దశ స్వీయ గణన ప్రక్రియలో ప్రజలు 100 శాతం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు సెన్సస్ పోర్టల్ లో కంప్యూటర్, మొబైల్,టాబ్ ద్వారా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో పాల్గొని, తప్పులేకుండా వివరాలను నమోదు చేయాలనిసూచించారు.మహబూబ్‌నగర్ పట్టణంలో గత దశాబ్ద కాలంలో జనాభా గణనీయంగా పెరిగిందని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాలు, ఇతర ప్రాంతాల నుండి వలసలు రావడంతో పట్టణ జనాభా సుమారు 3.50 లక్షలకు చేరిందని అంచనా

హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ఉందన్నారు.పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పార్కులు వంటి మౌలిక వసతులు కల్పించాలంటే ఖచ్చితమైన జనాభా గణాంకాలు అవసరమని పేర్కొన్నారు. దీనివల్ల సరైన ప్రణాళికలు రూపొందించి నిధులను సమకూర్చుకోవచ్చని అన్నారు.జనాభా గణన సేకరించిన డేటాతో ప్రతివర్గానికి తగిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలుఅమలు చేయడం సులభమవుతుందని అన్నారు. అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సెన్సస్ 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజలు సెన్సస్ పోర్టల్ ,వెబ్ సైట్‌లో తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. 2011 తర్వాత మళ్లీ ప్రభుత్వం జనాభా గణన ప్రారంభించిందని పేర్కొన్నారు.జనాభా గణన 2027 ప్రక్రియను ప్రధానంగా రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మొదటి దశలో ఇళ్ల జాబితా తయారీ (హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్) ప్రక్రియ 1 ఏప్రిల్ 2026 నుండి 30 సెప్టెంబర్ 2026 వరకు జరుగుతుందని తెలిపారు.రెండవ దశ అసలైన జనాభా గణన ఫిబ్రవరి 2027లో దేశవ్యాప్తంగా ఏక కాలంలో జరుగుతుందని ఆమె తెలిపారు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అనేది రాష్ట్రంలో జనగణన ప్రారంభం కావడానికి సరిగ్గా 15 రోజులు ముందు నుంచిఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారుస్వీయ గణనలో భాగంగా పౌరులు సెన్సస్ పోర్టల్‌లో ఉన్న 33 ప్రశ్నలకు వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.స్వీయ గణన గురించి యువత,విద్యార్థులుఅందరికీ అవగాహన కలిగించాలని అన్నారు ఈ డేటా ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. మొదటిసారిగా ఈ ప్రక్రియ డిజిటల్ రూపంలో జరుగుతోందని అన్నారు.ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఎప్పుడైనా వివరాలను నమోదు చేయవచ్చని తెలిపారు. స్వయంగా నమోదు చేయడం వల్లతప్పులు తగ్గుతాయని, సమయం ఆదా అవుతుందని చెప్పారు. నమోదు అనంతరం ఐడి జనరేట్ అవుతుందని, దానిని స్క్రీన్‌షాట్ తీసుకుని భద్రపరచుకోవాలని సూచించారు.ఎన్యూమరేటర్ వచ్చినప్పుడు ఆ ఐడిని చూపిస్తే జనాభాగణన ప్రక్రియ సులభంగా వేగవంతమవుతుందని చెప్పారు. మహబూబ్‌నగర్ ప్రజలుఎక్కువ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు. ప్రజలకు అవగాహన కలిగించేందుకు స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రదర్శించి స్వీయ గణన ప్రక్రియలో తమ కుటుంబ వివరాలను ఏ విధంగా నమోదుచేసుకోవాలనిస్టెప్‌లవారిగా వివరించారు.ట్రైనర్లు శ్రీకాంత్,బాలు యాదవ్ స్వీయగణన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

సెల్ఫ్ ఎన్యూమరేషన్: ఆన్‌లైన్‌లో నమోదు విధానం (దశల వారీ ప్రక్రియ)మీ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఇంట్లోనే ఉండి మీ కుటుంబ వివరాలను సులభంగా నమోదు చేయడానికి ఈ క్రింది స్టెప్స్ ఫాలో అవ్వండి: దశ 1 (వెబ్‌సైట్): ముందుగా భారతప్రభుత్వ అధికారిక సెన్సస్ పోర్టల్ ఎస్ఇ.సెన్సస్.జీఓవి.ఇన్‌ను ఓపెన్ చేయండి.దశ 2 (భాష ఎంపిక): వెబ్‌సైట్‌లో కుడివైపు పైన మీ ప్రాంతీయ భాష -మిగతా3లో..

అధికారికంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.వాసవి మాత చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పూల మాలలు సమర్పించారు. త్యాగనిరతి, ధర్మ నిష్ఠ, సమాజ హితభావనకు ప్రతిరూపమైన ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జె.ఎల్‌బి. హరిప్రియ, డిఆర్ఓ రాంరెడ్డి, డిపిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ సువర్ణ రాజ్, ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

వాసవీ మాత చిత్రపటానికి పూలమాల సమర్పించిన కలెక్టర్

ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన

స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పి డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పి డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్‌లైన్ వెబ్ సైట్ హెచ్‌టిటిపిఎస్//ఎస్ఇ.సెన్సస్.జీఓవి.ఇన్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో జనగణన2027 కార్యక్రమానికి సంబంధించి స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ గణన వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, ఎస్పీలు తమ వ్యక్తిగత గణన వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్‌పాటీల్ మాట్లాడుతూ జనగణన వంటి కీలక ప్రక్రియలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని, ఖచ్చితమైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వానికి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో సహకరించాలని పిలుపునిచ్చారు.జనగణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన (డిజిటల్‌సెల్ఫ్ ఎన్యుమరేషన్) విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్‌లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ స్వీయ గణన కార్యక్రమం నేటి ఆదివారం నుండి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని కలెక్టర్ చెప్పారు.ఈ కాలంలో జిల్లాలోని ప్రతి కుటుంబం తమవివరాలను సమగ్రంగా నమోదు చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. ఇంటర్నెట్

సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పి డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

సౌకర్యం ఉన్న వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని, అవసరమైన వారికి గ్రామ, వార్డు స్థాయిలో సహాయం అందుబాటులో ఉంటుందని, జిల్లాలో ఎవరూ ఈ అవకాశాన్ని వదులుకోకుండా ముందుకు వచ్చి పాల్గొనాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రత్యేకంగా కోరారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలుజనగణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఖచ్చితమైన జనగణన డేటా ఆధారంగా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వనరుల పంపిణీ వంటి అంశాలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొ న్నారు. జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజలుతమ వివరాలనునిజాయితీగా నమోదు చేయాలని సూచించారు.వ్యక్తిగత సమాచారం భద్రతకు ప్రభుత్వంకట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం -మిగతా3లో..

గద్వాల రైల్వే స్టేషన్‌కు కొత్త కళ

- అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ డీకే అరుణ

పనులను పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.13 కోట్లతో చేపట్టిన పనులు దాదాపుగా పూర్తయ్యాయని, మిగిలిన చిన్న చిన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డీకే అరుణ సూచించారు. గద్వాల రైల్వే స్టేషన్‌కి కొత్త రూపు సంతరించుకుందన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం 13 కోట్ల నిధులతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎయిర్ పోర్టులకు ధీటుగా రైలు ప్రయాణికులకు సౌకర్యాలు అందించాలనే ఆలోచనతో రైల్వే స్టేషన్ల అభివృద్ధిజరుగుతుందన్నారు.సామాన్యులు ఎక్కువగా ఉపయోగించే ప్రయాణం, రైలు ప్రయాణం అని రైల్వే వ్యవస్థ ఆధునికరణతో పేదలకు మేలు చేకూరుతుందన్నారు. రైల్వే స్టేషన్ లలో పరిశుభ్రమైన వాతావరం,మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నారని, గద్వాల రైల్వే స్టేషన్ గతానికి, ప్రస్తుతానికి పోలిక లేనంతలా అభివృద్ధి చెందుతుందన్నారు. మే 10వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకి వస్తున్నారని, అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసునట్లు తెలిపారు. కాంట్రాక్టర్ త్వరగాపనులు పూర్తి చేసేలా అధికారులుప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.నరేంద్ర మోదీప్రభుత్వంలో అన్ని రైల్వే స్టేషన్ గద్వాల,మహబూబ్ నగర్,జడ్చర్ల,షాద్‌నగర్,అలంపూర్ రైల్వే స్టేషన్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతుందన్నారు. కలెక్టర్, ఎస్పీ కార్యాలయం వైపు నుంచి రైల్వే స్టేషన్‌లోకి ప్రయాణికులు రాకపోకలు సాగించేలా ఏర్పాట్లు చేయాలని, బుకింగ్ కౌంటర్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. డీకే అరుణ వెంట జిల్లా బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు, బండల వెంకట్రాములు , కౌన్సిలర్లు త్యాగరాజు, శాలన్న, రామచందర్ రెడ్డి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు జయశ్రీ , రైల్వే అధికారులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా హేమంత కేశవ్ పాటిల్ బాధ్యతల స్వీకరణ

నాగర్‌కూర్నూల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా 9వ కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారిహేమంత కేశవ్ పాటిల్ ఆదివారం అధికార బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బాధ్యతల నుంచి రిలీవ్ అవుతూ, నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటివరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్‌గా సేవలందిస్తున్న హేమంత కేశవ్ పాటీల్‌ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మేరకు ఆయన తక్షణమే బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్‌అధికారులు, సిబ్బంది నూతన కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్.. -మిగతా3లో..

బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్లల్లో ఆనందం

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

మదనాపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల తో పేదల కళ్లల్లో ఆనందం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దంతనూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు.ప్రజాపాలనలో భాగంగా నియోజకవర్గంలోని మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరుకాగా దాదాపు ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. త్వరగా ఇంటి నిర్మాణంపనులు పూర్తిచేసుకొని గృహప్రవేశాలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లుమంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన,పేద ప్రజల సొంతింటికల ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సాధ్యమైంది అన్నారు.ముఖ్యమంత్రికి దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరితరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గృహప్రవేశం చేసిన వారికి నూతన బట్టలు అందజేశారు. హమాలీ కార్మిక భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, సర్పంచులు నాగరాజ్ గౌడ్, సుజాత రాజు, నాయకులు మహేష్, సత్యశీలారెడ్డి, వెంకటనారాయణ, అంజద్ అలీ, గోపిస్వామి, పావని రెడ్డి, వెంకటన్న, రాజవర్ధన్ రెడ్డి, సాయిబాబా, రాజు రెడ్డి, శ్రవణ్ కుమార్, శేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

గృహ ప్రవేశం చేసిన వారికి నూతన వస్త్రాలు అందజేస్తున్న జీఎంఆర్

భూత్పూర్‌లో వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త: భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.భూత్పూర్ పట్టణ కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరికొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు తాము ఆరుగాలం శ్రమించి పండించే వరిపంటకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమచేస్తోందని పేర్కొన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఆహర్నిశలు శ్రమిస్తోందని,రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోకుండా విరివిరిగా వరికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు.తరుగు,తూకం పేరిట రైతుల్ని మోసం చేస్తే ఊరుకునేదిలేదని ఎమ్మెల్యే జీఎంఆర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే శేఖర్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి వెంకట నర్సింహ్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,మండల వ్యవసాయాధికారి మురళీధర్,పీఏసీఎస్ సీఈఓ రత్నం ఇతర నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే జీఎంఆర్ భూత్పూర్ మండలం కొత్తమొల్గర,వెల్కిచర్ల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొత్తమొల్గర సర్పంచి మలిశెట్టి వెంకటేష్,వెల్కిచర్ల సర్పంచి రమేష్,కప్పెట సర్పంచి మాసగౌడ్,భట్టుపల్లి ఏవీఆర్‌కాలనీ తండా సర్పంచి తారునాయక్,ఉపసర్పంచి జైపాల్‌నాయక్‌లతో పాటు నాయకులు పల్లెరాంరెడ్డి,కప్పెట ఉప సర్పంచి వడ్డె శ్రీనివాసులు ఇతర నాయకులు భూపతిరెడ్డి,మాధవరెడ్డి,తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సమాజానికి గొప్ప విలువలను బోధించిన మహనీయురాలు వాసవీ మాత

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: సమాజానికి ధర్మం, అహింస, సత్యం వంటి గొప్ప విలువలను బోధించిన మహనీయురాలు వాసవి మాత అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వాసవికన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్‌కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ అహింస, ఆత్మగౌరవం, త్యాగ నిరతికి ప్రతీకగా నిలిచిన పవిత్ర దేవతామూర్తి శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి మాత అని కొనియాడారు.ఆమె చూపించిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని,సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించు కోవాలని,వాసవి మాత బోధనలు అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ వాసవి మాత జయంతి వేడుకలు సమాజంలో సత్సంకల్పాలు పెంపొందించేలాఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్‌చైర్మన్‌శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాసవి మాత జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాగడానికి ఉపయోగపడని మిషన్ భగీరథ నీళ్లు

శ్రీరంగాపూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఆదివారం మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీరు త్రాగడానికి పనికిరాని విధంగా కలుషితమైన నీరు రావడంతో ప్రజలు ఆందోళనకు గురి కావడం జరిగింది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రజలకు అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ త్రాగునీరు ఫిల్టర్ కాకుండానే కలుషితమైన నీళ్లు రావడంతో ప్రజలు ఆందోళనకు గురై గ్రామ అధికారులైన సర్పంచ్లకు ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన కంబలపురం గ్రామ సర్పంచ్ పర్వత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మిషన్ భగీరథ ఏఈకి ఫోన్ చేయగా సరైన వివరణ ఇవ్వలేదని తెలియజేశారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి మండలంలోని గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని, ఇలాంటి తప్పిదాలుపునరావృతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు గ్రామాధికారులైన సర్పంచులు తెలియజేయడం జరిగింది.



కలుషితంగా వస్తున్న మిషన్ భగీరథ నీరు

వరి కొనుగోలు కేంద్రాలు లేక రైతులకు ఇబ్బందులు

- తక్షణమే ఏర్పాటు చేయకపోతే కార్యాలయాల ముట్టడి
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి



నారాయణపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : జిల్లాలో వరి కోతలు పూర్తై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తమ పంటను నేరుగా మిల్లర్లకు, ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కలెక్టర్ స్థాయి అధికారుల సమీక్ష జరిగి నెల రోజులు గడిచినా ఇప్పటికీ జిల్లాలో పూర్తిస్థాయిలో కేంద్రాలను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు.ఎక్కడో ఒకటి, రెండు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేసి ప్రభుత్వం గొప్పలుచెప్పుకోవడం తప్ప రైతులపట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా ప్రభుత్వంలో మార్పు కనిపించడం లేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఖరీఫ్, రబీ సీజన్లలో కూడా కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగానిర్వహించారని,ప్రస్తుతం కూడాఅదే పరిస్థితి కొనసాగుతోందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫునరైతులకు మద్దతుగా జిల్లా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

శిల్పులకు ఘన సన్మానం

◆ లలిత కళలలో శిల్పానిది ప్రత్యేకమైన స్థానం

◆ సాహితి కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్

శిల్పులను సన్మానించిన సాహితి కళావేదిక సభ్యులు

వనపర్తి రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: ప్రపంచ శిల్ప కళాదినోత్సవాన్ని (ఏప్రిల్ నాల్గవ శని వారం) పురస్కరించుకొని వంశపారంపర్యమైన శిల్పులను సాహితి కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాంప్రదాయ శిల్పులకు సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ సన్మానించారు. శిల్పకళను ప్రవృత్తిగా తీసుకొని శిల,దారు, సిమెంట్ లలో దేవతా విగ్రహాలను తయారు చేస్తున్న శిల్పులు బైరోజు చంద్ర శేఖర్,డా.బైరోజు శ్యాం సుందర్ సోదరులను సాహితి కళా వేదిక సభ్యులు ఆదివారం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ లలిత కళలలో శిల్పానిది ప్రత్యేకమైన స్థానమని అరుదైన ఆ కళను బ్రతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సాంప్రదాయ శిల్పుల కుటుంబానికి చెందిన బైరోజు సోదరులు వృత్తిరీత్యా తెలుగు భాషోపాధ్యాయులు అయినప్పటికీ తమ తీరిక సమయాలలో శిల్పాలు తయారు చేస్తుంటారు.వీరు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవాలయాలకేగాక కర్నూలు, నల్గొండ,అదిలాబాద్ తదితర ప్రాంతాలకు దేవతా మూర్తులను తయారు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. వీరి శిల్పకళా సేవను అభినందిస్తూ తెలుగు విశ్వవిద్యాలయం వంటి సంస్థలే గాక చిన్నజీయర్ స్వామి, విద్యా నృసింహభారతి,సిద్దిలింగ మహాస్వామి లాంటి ఆధ్యాత్మిక గురువులు విగ్రహ ప్రతిష్టా సందర్భాలలో సన్మానించింది ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ దేశి రాములు యాదవ్, గోపాల్‌పేట ఏంఇఓ ఎస్.చంద్రశేఖర్, సామాజికవేత్త గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, బుచ్చిబాబు, శ్రీనివాస్, సాయి దరహాస్ తదితరులు పాల్గొన్నారు.

మహా మండప నిర్మాణానికై పరిశీలన

మహా మండప నిర్మాణంపై సూచనలిస్తున్న స్థపతి వల్లి నాయక్

చిన్న చింతకుంట ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా పిలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి మహా మండప నిర్మాణానికి గాను ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లి నాయక్ పరిశీలించారు. కొండపై గల స్వామివారి ప్రధానాలయంలో మహా మండప నిర్మాణానికి గాను దాతలు ముందుకు రావడంతో మంటప నిర్మాణంపై సలహాలు, సూచనలను ఇచ్చారు. ఈ మహా మండప నిర్మాణానికి గాను ప్లాన్ అంచనాను తయారు చేస్తామని ఆయన తెలిపారు. అంతకుముందు స్థపతి వల్లి నాయక్ శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు బత్తుల బాలరాజ్, భరత్ కుమార్, వెంకటేష్ ,ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రారంభం

నారాయణపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : జిల్లా రైతులకు ఖరీఫ్ సాగుపై శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ప్రొ॥ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి శాస్త్రవేత్త డా.టి.రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 23 వరకు నెలరోజుల పాటు కొనసాగనుంది. జిల్లాలోని సుమారు 40 గ్రామాల్లో ఐదు శాస్త్రవేత్తల బృందాలు పర్యటిస్తూ రైతులకు ప్రత్యక్ష శిక్షణ అందించనున్నాయి. ఖరీఫ్ పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు సూచించడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణల్లో పంటల ఎంపిక, మెరుగైన విత్తన రకాలు, ఎరువుల సమతుల్య వినియోగం, యూరియా తగ్గింపు, విత్తన శుద్ధి, తెగుళ్లు-పురుగుల నియంత్రణ, సాగునీటి పొదుపు వంటి అంశాలపై వివరాలు తెలియజేయనున్నారు. కోస్గి, మగనూర్, నారాయణపేట, మద్దూర్, కృష్ణ, మక్తల్, ధన్వాడ, మరికల్, ఉట్కూర్ మండలాల్లోని రైతు వేదికల్లో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వ్యవసాయ శాఖతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధి పొందాలని డా. రాజేశ్వర్ రెడ్డి కోరారు.

ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

అచ్చంపేట, ఏప్రిల్,26 ప్రభాతవార్త: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఏప్రిల్ 26న (వైశాఖ శుద్ద దశమి) ఘనంగా జరుపుకుంటారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవీ మాత జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారిక రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆదివారం అచ్చంపేట తహశీల్దార్ కార్యాలయంలో వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ భీష్వ, ఎన్నికల నాయబ్ తహశీల్దార్ లక్ష్మణ్, మండల గిర్ధవర్ శివకుమార్. జూనియర్ అసిస్టెంట్లు అంజి, శంకర్, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

లత్తిపూర్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : శ్రీశైలం, హైదరాబాద్ ప్రధాన రహదారిలోని లత్తిపూర్ గ్రామ పంచాయతీ శివారులో ఉన్న కట్ట మైసమ్మ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కు ఆలయ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.వివిధ నృత్యాలతో ఆటపాటలతో స్వాగతం పలికారు. అట్టహాసంగా జరిగిన కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకులు కార్నే లక్ష్మీనారాయణ, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు లు స్వాగతం పలికారు.

శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పండ్ల పంపిణీ

ఉప్పునుంతల, ఏప్రిల్26 ప్రభాతవార్త: మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవికాలంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గంట నరేష్, బూరం నరేష్, వార్డు సభ్యులు సాయి, ఉప్పరి బాలరాజు లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే

తెలంగాణలో ఆలయాలకు ప్రత్యేక గుర్తింపు

◆ రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

◆ అట్టహాసంగా కొలువు దీరిన కట్ట మైసమ్మ పాలక మండలి

◆ ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

కట్ట మైసమ్మ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఉప్పునుంతల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మండలంలోని లత్తిపూర్ గ్రామ శివారులో ఉన్న కట్ట మైసమ్మ పాలకమండలి సభ్యులు ఆదివారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ దేవాదాయ , ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి 765లో ఉన్న కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎడ్ల నరేష్ యాదవ్‌తో పాటు పాలక మండలి సభ్యులు ముడావత్ లక్ష్మి, కొమ్మెర రవి, కదారి వెంకటేష్ యాదవ్, మారుపాకుల నిరంజన్ గౌడ్, దేవర్ల మల్లయ్య లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్, టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాల అభివృద్ధికి కృషి చేసింద న్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 కోట్లతో డిండి రిజర్వాయర్ లో బోటింగ్, రిసార్ట్స్ ఏర్పాటు కు కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఉప్పునుంతల మండలంలో ఉన్న మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. జాతీయ రహదారి లో లత్తి పూర్ గ్రామ పంచాయతీ శివారులో ఉన్న కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధి పాలక వర్గం ద్వారా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహకారంతో పాలక మండలి ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఎన్నో రోజులుగా వివాదంలో ఉన్న కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారి సౌజన్యంతో అభివృద్ధి కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి ఉపాధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు దేవాదాయ, ధర్మాదాయ శాఖ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్స్పెక్టర్‌మదన్ మోహన్, శ్రీఉమామహేశ్వర దేవస్థానం ఇఓ శ్రీనివాస్ రావు,ఎస్సై వెంకట్‌రెడ్డి,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నేలక్ష్మీ నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఉప్పునుంతల సర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులు, అయ్యవారిపల్లి సర్పంచ్ జిల్లెల్ల జగత్‌రెడ్డి, తిప్పాపూర్ సర్పంచ్ మహేష్ సింగ్, సూర్య తండా సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్ గున్న మోని లింగమయ్య యాదవ్ ,ఓబిసి సెల్‌జె ఎసి చైర్మన్ కాశన్న యాదవ్, అన్ని గ్రామాల పార్టీ నాయకులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి మాత జయంతి

◆ డిసీఆర్బీ డిఎస్పీ బాలాజీ నాయక్

వాసవి మాత జయంతి వేడుకల్లో డిసీఆర్బీ డిఎస్పీ బాలాజీ నాయక్

వనపర్తి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: ధర్మం, త్యాగం, అహింసకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన వాసవి కన్యక పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం వనపర్తి డిసీఆర్బీ డిఎస్పీ బాలాజీ నాయక్, మాతవారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి మాత అహింస, ధర్మం, త్యాగానికి ప్రతీక ఆమె తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ సమాజానికి శాశ్వతమైన మార్గ దర్శకత్వాన్ని అందించారు. ఆమె చూపిన సత్యం, న్యాయం, శాంతి మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత సమాజంలో సౌహార్దం, నైతిక విలువలు పెంపొందించుకోవడమే ఆమె జయంతి సందేశం

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న డిసీఆర్బీ డిఎస్పీ బాలాజీ నాయక్

వాసవి కన్యకా పరమేశ్వరి మాత అహింసా సిద్ధాంతం, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచారని ఆమె జీవితం త్యాగం, ఆత్మగౌరవం, సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకంగా నిలుస్తుంది ప్రతి ఒక్కరూ ఆమె చూపిన శాంతి, న్యాయం మార్గంలో నడవాలని సమాజంలో శాంతి, సౌహార్దం,న్యాయం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విలువలు ఉన్న సమాజమే శక్తివంతమైన దేశానికి పునాదని డిఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లా పోలీసు కార్యాలయం ఎస్సైలు, రామరాజు, మంజునాథ్ రెడ్డి, ఆనంద్, విజయ్ కుమార్, తిరుపతిరెడ్డి, నరేందర్, అంజద్, శేఖర్ రెడ్డి,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, మగ్దుం భారీ, పోలీసు సిబ్బంది పాల్గొని పరమేశ్వరి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పియులో వాసవీ మాత జయంతి

పియులో నిర్వహిస్తున్న వాసవీ మాత జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కాలేజీలో శ్రీ వాసవి మాత జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. ఎస్ ఎన్ అర్జున్ కుమార్ హాజరై పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్ ఎన్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వాసవి మాత జన్మదిన పురస్కరించుకొని ఆర్యవైశ్యులు వారి యొక్క ట్రస్ట్ ద్వారా సమాజంలో చాలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు వేసవికాలంలో త్రాగునీరు మరియు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారని గుర్తు చేశారు. డా.ఎం గాలెన్న మాట్లాడుతూ భారత దేశంలో శ్రీ వాసవి మాత యొక్క జన్మదిన సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు,సాంస్కృత కార్యక్రమాలు ఆర్యవైశ్యులు నిర్వహిస్తూ ఉంటారు. తెలంగాణ ప్రభుత్వము వాసవి మాత జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషమన్నారు. శ్రీ వాసవి మాత జన్మదినాన్ని అధికారికంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నందుకు పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్. శ్రీనివాస్ కు అదేవిధంగా రిజిస్ట్రార్ ప్రొ॥ పి.రమేష్ బాబుకి, యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా॥ డి. మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రెసిడెంట్ రామ్మోహన్ జి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ పట్టణంలో అయ్యప్ప దీక్షలో ఉన్న వాళ్లకు 41 రోజులు ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించి వారి యొక్క దాతృత్వాన్ని పంచుకున్నారనితెలిపారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అరవింద్, బుగ్గప్ప, ఉదయ్ కుమార్, అశోక్, రాజు, దత్తు, ప్రవీణ్ కుమార్, రాకేష్, శేఖర్, ఉదయ్,శివ,రేవతి, అఫ్రీన్, శివాని, హేమలత, స్వాతి పాల్గొన్నారు.

శ్రీచౌడేశ్వరి మాత మహోత్సవాలు ప్రారంభం

కన్నుల పండుగగా గణపతి విగ్రహ ప్రతిష్టాపన

చౌడేశ్వరి మాత వేడుకల్లో భక్తులు

నారాయణపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో గల శ్రీ చౌడేశ్వరి మాత దేవాలయంలో దేవాంగ సమాజం ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న కుంభోత్సవ మహోత్సవాలు ఆదివారం నుంచి భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెల్లవారుజామున అమ్మవారికి మహాభిషేకం, పసుపు కుంకుమాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితులు వెంకు శాస్త్రి మంత్రోచ్చారణల నడుమ మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు దంపతుల చేత యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవాలకు వివిధ గ్రామాలు, సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కుంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని దర్శనం పొందారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు.27న మహిళల చేత సామూహిక కుంకుమార్చన, కలశ ఊరేగింపు నిర్వహించనుండగా, (28న) కుంభోత్సవ ప్రధాన కార్యక్రమాలను పురందరులచే వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాంగ సమాజం సభ్యులు తెలిపారు. వేడుకలకు దేవాంగ సమాజం సభ్యులతో పాటు గ్రామస్తులు, వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ చౌడేశ్వరి మాత కృపాకటాక్షాలు పొందాలని జాజాపూర్ దేవాంగ సమాజం సభ్యులు కోరారు.

ఆర్ఐడి స్కూల్‌లో డిజిటల్ పద్ధతిలో ఏర్పాటు చేసిన జనగణన

◆ ప్రతి పౌరుడు తన కుటుంబ వివరాలను జనాభా లెక్కలలో నమోదు చేసుకోవాలి ◆ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం

ఆర్ఐడి స్కూల్‌లో డిజిటల్ పద్ధతిలో ఏర్పాటు చేసిన జనగణన

కొల్లాపూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: కొల్లాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆర్ఐడి స్కూల్‌లో ఏర్పాటు చేసిన జనాభా లెక్కల స్వీయ గణన ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, వైస్ చైర్మన్ షేక్ రహీంపాషా,10వ వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మాట్లాడుతూ ఇప్పుడు ప్రజలే తమ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సులభంగా ప్రతి పౌరుడు మీ కుటుంబ వివరాలను జనాభా లెక్కలలో నమోదు చేసుకోగలరని తెలిపారు.భారత దేశంలో జనాభా లెక్కలు ప్రతి 10 సంవత్సరాలకు ఒక్కసారి కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగే అతి పెద్ద పరిపాలన ప్రక్రియ అని అన్నారు. 2011 చివరి అధికారిక జనాభా లెక్కల్లో కాగా,2021లో జరవాల్సినవి కోవిడ్ కారణంగా వాయిదా పడి ఇప్పుడు 2026, 27 లో డిజిటల్ పద్ధతిలో జరగనున్నాయి. ఇవి ప్రజల సంఖ్య సామాజిక ఆర్థిక, విద్యా, స్థితిగతులపై డేటాను సేకరించి ప్రభుత్వ ప్రణాళికలు వనరుల పంపిణీకి మూలాధారంగా పనిచేస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ ఖాదర్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ట్రైనర్ చంద్రారెడ్డి ,మేనేజర్ జగదీష్ ,వార్డ్ ఆఫీసర్లు,మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

లింగాల,ఏప్రిల్ 26, ప్రభాతవార్త: మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకుని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు అప్పాయి పల్లి సర్పంచ్ ముడావత్ విజయకృష్ణ నేతృత్వంలోని జనంతో మనం సభ్యులు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో నర్స లక్ష్మమ్మ మృతి చెందారు. సామాజిక సేవా దృక్పథంతో సర్పంచ్ విజయకృష్ణ ఏర్పాటు చేసిన జనంతో మనంకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మార్కం పర్వతాలు ఆదివారం మృతురాలి ఇంటివద్దకు వెళ్లిబాధితురాలి కుటుంబాన్ని పరామర్శిస్తూ మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇంటికి పెద్దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న బాధితురాలి కుటుంబానికి రూ.11 వేలు ఆయన అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూఅన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మార్కం పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మొగిలి నిరంజన్, చందర్, ఎల్లాస్వామి, శ్యామ్ సుందర్, దేవేందర్, మహేష్, పాకిరప్ప, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావ సభ విజయవంతం

దామరగిద్ద ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఆవిర్భావ సభ నారాయణపేట్ జిల్లాలో ఘనంగా జరిగింది. ఈ సభకు భారీగా హాజరై విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు, వివిధ మండలాల నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ ముఖ్యులకు తెలంగాణ రాష్ట్ర సేన జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్ హృదయపూర్వకధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విస్తృత భాగస్వామ్యం, నాయకుల సమన్వయం వల్ల సభ విజయవంతమైందన్నారు. సభ విజయానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల సంక్షేమం కోసం విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం వంటి రంగాల్లో పాంచజన్యం ద్వారా సేవలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కల్వకుంట్ల కవితకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుని, వారికి న్యాయం చేయడానికి ఆమె చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరును మళ్లీ తీసుకురావడం ద్వారా తెలంగాణ ప్రజలలో ఉన్న భావోద్వేగ బంధం మరింత బలపడిందని ఆయన పేర్కొన్నారు. ఆవిర్భావ సభలో కవిత చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజల మనస్సులను గెలుచుకుందని తెలిపారు.ఆమె ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, అనేక మంది ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేస్తున్నారని చెప్పారు.ఈ విజయవంతమైన సభ పార్టీకి మరింత బలం చేకూర్చుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ముస్తాపేట సర్పంచ్

చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

దామరగిద్ద, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట స్టేజ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్పంచ్ సరస్వతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, శుద్ధమైన మంచినీటి సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు.ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజిలయ్య గౌడ్, ఉసెనప్ప, వెంకటయ్య గౌడ్, ఎస్. గోవిందు గౌడ్, కాశప్ప, గోవిందు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల స్టేజి సమీపంలో వోల్వో బస్సు ప్రమాదం

ప్రమాదానికి గురైన వోల్వో బస్సు

ఎర్రవల్లి ఏప్రిల్ 26,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం పరిధిలోని ఇటిక్యాల స్టేజి సమీపంలో ఆదివారము తెల్లవారుజామున జాతీయ రహదారి 44 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న వోల్వో బస్సు లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో అదుపు తప్పి ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 35 మందిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు శ్రీజ (27), అంజలి (20), చిన్నారులు ఫైజా, హైజాగా గుర్తించారు. ప్రమాదానికి గురైన బస్సు నెంబరు ఎన్ఎల్ 02 బి3095. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్‌గా సిజే బెనహర్

నియామక పత్రం అందజేసిన డీసీసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్‌కన్వీనర్‌గా సీనియర్ నాయకుడు సిజే బెనహర్ నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. పార్టీకి మీడియాకు మధ్య వారధిలా మీడియా సెల్ కన్వీనర్ సేవలు అమోఘమని అన్నారు. మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం గత 30 ఏళ్ల నుంచి పార్టీ ప్రచార బాధ్యతలను అప్పగిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. పార్టీ నాపై పెట్టిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు చంద్రకుమార్ గౌడ్,రాములు యాదవ్, నాయకులు గోనెల శ్రీనివాసులు, పీర్ సాదిక్,ఇద్రీస్,చందు యాదవ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పాతమొల్గర మల్లయ్యస్వామి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

ఎమ్మెల్యే జీఎంఆర్‌కు మేకపిల్లను బహుకరించిన కురుమ,యాదవులు

భూత్పూర్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త: భూత్పూర్ మండలం పాతమొల్గర గ్రామంలో కురుమ, యాదవులు ఆదివారం మల్లయ్యస్వామి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) హాజరయ్యారు.ఈ సందర్భంగా కురుమ, యాదవులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు మేకపిల్ల జీవాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మండడి వెంకట నర్సింహ్మారెడ్డి,కొత్తమొల్గర సర్పంచి మలిశెట్టి వెంకటేష్,కప్పెట సర్పంచి మాసగౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

భూపతి రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

వెల్దండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి జన్మదినోత్సవాన్ని వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని భూపతిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంట్రాక్టర్ శశి పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్, దిశా కమిటీ సభ్యులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ, వెంకటయ్యగౌడ్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్ నాయక్, పూల్ సింగ్, కృష్ణా ముదిరాజ్, లక్ష్మణ స్వామి పుల్లయ్య,గోపాల్ నాయక్,ఎర్ర శ్రీను ముదిరాజ్, పురుషోత్తం చారి, వెంకటేష్, పాండు చారి, ఈదులపల్లి శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

దొడగుంటపల్లిలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

పెద్దమండడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని దొడిగుంటపల్లి ఆదివారం చెందిన వీఆర్‌ఓ గోపాల్ అన్న కుమారుడు వివాహానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా దొడిగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ బీరయ్య లక్ష్మీ మ్మ కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. వారితో పాటు వివిధ గ్రామాల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: కౌకుంట్ల మండల కేంద్రంలోని మాజీ ఎంపిటిసి కిష్టన్న మనుమడి దోలారోహణ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కిష్టన్న మనుమడి దోలారోహణ కార్యక్రమంలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యేను మాజీ ఎంపిటిసి కిష్టన్న దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్, తుమ్మల శేఖర్ రెడ్డి, శివకుమార్, కురవ రవి, నీలి శ్రీనివాసులు, పుట్టపల్లి నరేందర్ గౌడ్, పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక చేయూత

పెళ్లికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామ సర్పంచ్ శారది హరికిషన్ నాయక్

వెల్దండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మండలంలోని రాచూర్ తండాకు చెందిన పార్ట్నర్ తుల్జా బుజ్జి కుమార్తె వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిమినోని పల్లి గ్రామ సర్పంచ్ శారదా హరికిషన్ నాయక్ ఐదు వేల రూపాయలను పెళ్లి కూతురు అందించారు కార్యక్రమంలో గ్రామస్తులు భాషా నాయక్ మాజీ ఉపసర్పంచ్ చిన్న నాయక్ హనుమా గోపాల్ పార్వా కిషన్ రవీందర్ రమేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

అయ్యవారిపల్లె గేట్ వద్ద రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి

ప్రమాదంలో మృతి చెందిన జటగోని రాజేష్

ఉప్పునుంతల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని అయ్యవారి పల్లి స్టేజి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఎస్సై కథనం ప్రకారం ఈ ప్రమాదం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, అమ్రాబాద్ మండలం బి.కె. తిరుమాపూర్ గ్రామానికి చెందిన జటగోని రాజేష్ బైక్‌పై అమ్రాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తుండగా, ఎదురుగా హాజీపూర్ నుంచి డిండి రోడ్ వైపు వస్తున్న జల్ తండా (డిండి మండలం) నివాసి ధర్మ నాయక్ బైక్‌లు పరస్పరం ఢీకొనడంతో ఈ ప్రమాదంలో జటగోని రాజేష్(17) తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మృతి చెందగా, ధర్మ నాయక్ గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న ఉప్పునుంతల ఎస్సై వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.

ఇంటర్నేషనల్ డాన్స్ ఫెస్టివల్‌లో మహబూబ్‌నగర్ కళాకారిణి ప్రతిభ

కళాకారిణి ప్రతిభ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: తిరువనంతపురంలో అద్భుతంగా నిర్వహించిన 5వ అనంతపురి ఇంటర్నేషనల్ డాన్స్ ఫెస్టివల్‌లో మహబూబ్‌నగర్ కళాకారిణి ప్రతిభ చాటారు.కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలోని భారత్ భవన్‌లో ఏప్రిల్ 25, 2026న ఘనంగా నిర్వహించిన 5వ అనంతపురి ఇంటర్నేషనల్ డాన్స్ ఫెస్టివల్‌లో మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రముఖ నృత్య గురువు, మాస్టర్ ఇన్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ (కూచిపూడి) బిఈడి కళాశాల అతిథి అధ్యాపకురాలు అయిన జి. శాంతి మాస్టర్ పాల్గొనితన ప్రతిభను చాటుకున్నారు. ఈ అంతర్జాతీయ వేదికపై వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు పాల్గొనగా, శాంతి మాస్టర్ కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. సంప్రదాయ నృత్య శైలిని ఆధునిక అభినయంతో మేళవించి అందించిన ప్రదర్శనకు విశేష ప్రశంసలు లభించాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కళాకారిణి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచడం గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు.శాంతి మాస్టర్ ఈ విజయంతో జిల్లా కళాకారులకు మరింత ప్రోత్సాహం లభించనుంది.

జర్నలిస్టులు నా కుటుంబ సభ్యులు

- మీరు మేము వేరు కాదు
- చేస్తున్న సాయాన్ని వక్రీకరించొద్దు
- ప్రజాసేవకే రాజకీయాల్లోకి
- పాలమూరు ప్రశాంతతకు సహకరించండి
- మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మాట్లాడుతున్న విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, హాజరైన మీడియా సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: జర్నలిస్టులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తానని విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులు విజ్ఞులని, మంచి పనులను ప్రజలకు చేరవేయడం వారి బాధ్యత అన్నారు. ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దే బాధ్యత కూడా మీడియాదేఅని పేర్కొన్నారు. మీ కలానికి ముగింపు లేదు.. రాజకీయాలు శాశ్వతం కాదు.. అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, చేస్తున్న సహాయాన్ని వక్రీకరించి చూడొద్దని విజ్ఞప్తి చేశారు. తల్లి బిడ్డ సంక్షేమమే ధ్యేయంగా గర్భిణీలకు యెన్నం హెల్త్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిఇప్పటివరకు 850 కిట్లు అందజేసినట్లు వివరించారు. యెన్నం హెల్త్ కార్డు ద్వారా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా వారికి ఉచిత వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్‌కు ప్రింటర్ కంప్యూటర్ అందించేందుకు హామీ బాధ్యత మరిస్తే సమాజానికి నష్టం అని హెచ్చరిక చేశారు. జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తారని,విలువలు కాపాడాల్సిన అవసరం ఉందని సూచన చేశారు. 20 వేల మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు లక్ష్యంగా విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి నుంచి పలు కార్యక్రమాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇటీవలఎన్‌ఎంఎంఎస్ పరీక్షల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 80 సీట్లకు గాను మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి 60మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వారందరికీ సంవత్సరానికి రూ. 12000 చొప్పున నాలుగేళ్ల పాటు ఆర్థిక సాయం కేంద్రం నుంచి అందం ఉందని పేర్కొన్నారు. ఏటీసీ సెంటర్‌లో నూతన సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. మహబూబ్ నగర్‌ను మొదటి స్థానంలో నిలపడం లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. సూచనలు, సలహాలతోనే నాయకులు మంచి దారిలో నడుస్తారని పేర్కొన్నారు. సమాజాన్ని బాగు చేసే బాధ్యత జర్నలిస్టులు రాజకీయ నాయకులపై ఉందని, పాలమూరు ప్రశాంతత కోసం అందరూ సహకరించాలని కోరారు. ప్రతినెల తాను ఇకపై ప్రెస్ క్లబ్లో ఒక సమావేశం ఏర్పాటు చేసి అందుకు రూపాయలు ఐదువేల ఫీజు కూడా చెల్లిస్తానని తెలిపారు. ప్రెస్ క్లబ్ కు స్వతంత్రంగా ఆర్థిక వనరులు ఉండాలని తద్వారా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతకుముందు ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా కోశాధికారి పల్లెమోని యాదయ్య ప్రెస్ క్లబ్ ఆర్థిక కార్యకలాపాలను నివేదిక రూపంలో సభ్యులకు అందజేశారు. అనంతరం బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, పిసిసి కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, ముడాచైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, మత్స్య సహకార సంఘం డైరెక్టర్ గోనెల శ్రీనివాస్, 60వ డివిజన్ మున్సిపల్ కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య, చందు యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షులు వెంకటేష్,ధరణి, అంజి, సంయుక్త కార్యదర్శులు మని ప్రసాద్, సతీష్‌కుమార్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు రవికుమార్, మోహన్‌దాస్,రమణ, షాబుద్దీన్, అహ్మద్,సాయికుమార్ లతోపాటు సీనియర్ జర్నలిస్టులు బండి విజయ్ కుమార్, బసవరాజ్, పి. రవికుమార్,శివకుమార్, హెచ్.విజయభాస్కరరావు, కేపే విజయ రాజు, కాటమ నాగరాజుగౌడ్, జకీ, మహ్మద్ రఫీ, విద్యా సాగర్ రెడ్డి, జెమిని శేఖర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

అంబరానంటిన వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

అమ్మవారి అలంకరణకు స్వర్ణకిరీటం తీసుకువస్తున్న దాతలు

కల్వకుర్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో వైశాఖ శుద్ధ దశమి ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలు అంబరాన్ని తాకే విధంగా నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ మొదలుకొని, అభిషేకాలు హనుమాన్ చాలీసా పారాయణం, పల్లకి సేవ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి పారాయణ, పల్లకి సేవ,గోసేవ, మహిళలచే దేవతకు కుంకుమార్చన, అనంతరం అమ్మవారి దోలారోహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సంవత్సరం వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జన్మదిన వేడుకలు రాష్ట్ర పండుగగా జీఓ ప్రకటన విడుదల చేసినందుకు దేవాలయం, ఆర్యవైశ్య మహాసభ సంఘం, అనుబంధంసంఘాల తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి జన్మదిన మహోత్సవం సందర్భంగా దాతల సహకారంతో 32 తులాల 50 లక్షల విలువగల స్వర్ణ కిరీటం అమ్మవారికి అలంకరించారు.త్వరలో దేవాలయానికి రంగులు వేయడం, దేవాలయం ప్రాంగణంలో ఉన్న పంక్షన్ హాల్ ను ఆధునీకరణ పనులు పూర్తి చెయ్యాలని అది కూడా దసరా నవరాత్రుల వరకు అందరి సహకారంతో పూర్తి చెయ్యాలని అన్నారు.అనంతరం భక్తులకుభోజన ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు మండల, పట్టణ,మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, రైస్ మిల్లుల, రికార్డు గ్రేటర్ మిల్లుల,కిరాణ షాపుల అసోసియేషన్‌ల సభ్యులు, ఆర్యవైశ్య అనుబంధం సంఘాలు సభ్యులు వాసవి క్లబ్,అవోప,దేవాలయం ప్రధానఅర్చకులు లక్ష్మి నారాయణ, ఆర్య వైశ్య మహాసభ మహిళా, యువజన సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులుకృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు తెలిపారు.

ఘనంగా వాసవి మాత జయంతి

అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తున్న మహిళలు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో ఆదివారం నాడు శ్రీవాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. పడమటి ఆంజనేయ స్వామి పుష్కరిణిలో బ్రాహ్మణ వేద పండితుల మంత్రోచరణలచే అమ్మ వారి కలశాలకు పూజా చేసి అనంతరం 108 మంది కన్నెపిల్లలచే పడమటి ఆంజనేయ స్వామి కోనేరు నుండి వాసవి దేవాలయం వరకు వాసవి మాత పాటలతో భజనలు చేస్తూ, సన్నాయి వాయిద్యాలతో మక్తల్ పట్టణ పురవీధుల గుండా అమ్మవారి శోభ యాత్ర శోభాయమానంగా కొనసాగింది. శోభాయాత్రను చిన్నారులు, మహిళలు, పురుషులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. అనంతరం 108 కళాశాల కన్నెపిల్లల ఊరేగింపు అమ్మవారి ఆలయ ప్రాంగణం చేరుకొని దేవాలయం చుట్టూ తిరుగుతూ అమ్మవారి మూలవిరాట్‌కు వేదమంత్రాలతో అభిషేకము చేశారు. అనంతరం సామూహిక కుంకుమార్చన, పారాయణం,అమ్మవారికి ఒడిబియ్యము, పల్లకి సేవ, దోలారోహణము, మహమంగళహారతి అన్న ప్రసాదవితరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం, మహిళ సంఘము,యువజన సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, పట్టణ ప్రజలు, హిందు బంధువులు, చిన్నారులు, మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

సేవ చేస్తూ.. అవగాహన కల్పిస్తూ..

- లక్ష్మీపల్లిలో ఉత్సాహంగా

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం

మహబూబ్‌నగర్ / దేవరకద్ర, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి వేసవి కాల ప్రత్యేక శిబిరం లక్ష్మీపల్లి గ్రామంలో కొనసాగుతున్నది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం పిఆర్ఓ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ అసిస్టెంట్ ప్రొ॥ డా॥ఎం గాలెన్న హాజరై ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. డా.గాలెన్న మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ 24/7 అందుబాటులోఉండి ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయుట కొరకు ముందుండాలని సూచించారు. నేషనల్ ఎద్యుకేషన్ పాలసీ 2020 లో దేశంలో చదువుతున్నటువంటి ప్రతి ఒక్క కాలేజీ విద్యార్థిని విద్యార్థి తప్పకుండా పది రోజులు గ్రామాలలో నివసించి గ్రామీణ పరిస్థితులపై అధ్యయనం చేయాలని ఉన్నదని సూచించారు. తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఎన్ ఎస్ఎస్ వాలంటీర్స్ కి ప్రత్యక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు పంటల మార్పిడిపై అదే విధంగా ఫర్టిలైజర్, పెస్టిసైడ్ వాడకుండా పంటలు పండించే విధంగా చైతన్యం చేయాలని సూచించారు.పాలమూరు విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. ఎస్ ఎన్ అర్జున కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ముఖ్యంగా బాల్యవివాహాలు జరగకుండా బడికి రాని పిల్లలను బడికి పంపే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని సూచించారు.గ్రామాలలో ప్రజలు ఎక్కువగా బహిర్భూమికి వెళ్తుంటారని అలాంటిది మంచిది కాదని గ్రామస్తులకు చైతన్యం చేసి మరుగుదొడ్డి నిర్మించుకుని వాడే విధంగా చైతన్య పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్ రవికుమార్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ 46 మెంబర్స్ పాల్గొన్నారు.

లక్ష్మీపల్లిలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి జుపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

మంత్రికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కల్వకుర్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పట్టణంలోని మహిత మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులుజూపల్లి కృష్ణారావు, జనహృదయనేత కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావకు డా.యశోద బాయ్ బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య మందులు ఇవ్వడం అభినందనియం అన్నారు. అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య ఖర్చులు తక్కువగా ఉండి హైదరాబాద్ వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు.అనతరం వైద్యులుఅతిథులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పుర చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్వాజ్‌ఖాన్,పుర కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,జిల్లా,స్థానిక నాయకులు ఆసుపత్రి కన్సల్టెంట్ వైద్యులు డా.శివరాం, డా. యశోద, వైద్య బృందం సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల విద్యార్థులతో బడిబాట కార్యక్రమం

ధరూర్ ఏప్రిల్ 26, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల సంక్షేమ వారోత్సవ కార్యక్రమాల్లో పురస్కరించుకొని వివిధవసతి గృహాల విద్యార్థులతో బడిబాట ఎంపీడీవో కృష్ణమోహన్ తాసిల్దార్ నందిని, ఎంఈఓ రవీంద్రబాబు కార్యక్రమాల్లో పురస్కరించుకొని వివిధ వసతి గృహాలవిద్యార్థులతో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.చదువుకుంటే జ్ఞానం ఆలోచన విధానము పెరుగుతాదని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తాసిల్దార్ నందిని ఎంపీడీవో కృష్ణమోహన్ ఎంఈఓ రవీంద్రబాబు అన్నారు. తాసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం ఎంఈఓ కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జడ్పిహెచ్ఎస్ ధరూర్ ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం నందు బడిబాట కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ప్రాముఖ్యతనుతెలియజేస్తూ చుట్టుపక్కల ఉన్నవారం దరికీ తెలియజేస్తూ అవగాహన కల్పించాలని వారి కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవ కార్యక్రమాల్లో పురస్కరించుకున్నారు. చదువు ప్రాముఖ్యత గురించి తెలియ చేశారు. విద్యార్థులు ఖాళీ సమయంలో చదువుకొని పెద్దలకు విద్య నేర్పించే బాధ్యతతీసుకోవాలని వారు సూచించారు.చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు సార్వత్రిక ఎస్ఎస్సి ఇంటర్ ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందన్నారు. సార్వత్రిక విద్యా సంస్థలు చేరే విద్యార్థులు తమ పనిని చేసుకుంటూనే చదువుకునే వెసులుబాటు కల్పించమన్నారు. చదువుకుంటే ప్రతి మనిషి ఎవరిపైనైనా ఆధారపడకుండా జీవించవచ్చని జీవితం లో ఎలాంటి సమస్యలు వచ్చినా ఎదుర్కోవచ్చని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలు వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు పెద్దది చేస్తూ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని వారు కోరారు.విద్యార్థులుఉపాధ్యాయులుఅధికారులు చదువుపై ప్రాముఖ్యత తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ నర్సింలు, రెవెన్యూ సిబ్బంది అధికారులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జన గణన షురూ..

(మొదటి పేజీ తరువాయి)

(తెలుగు లేదా ఇంగ్లీష్) ఎంచుకోండి.దశ 3 (లాగిన్): మీ మొబైల్ నంబర్ ఎంటర్ చేసి, దానికి వచ్చే ఓటీపీ (ఓటిపి వెరిఫికేషన్) ద్వారాపోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.దశ4 (చిరునామా): మీ రాష్ట్రం, జిల్లా, పిన్ కోడ్ మరియు మీ గ్రామ/వార్డు వివరాలను ఎంచుకుని, డిజిటల్ మ్యాప్‌పై (జియోమ్యాపింగ్) మీ ఇంటిని కచ్చితంగా గుర్తించండి.దశ 5 (ప్రశ్నావళి): స్క్రీన్‌పై కనిపించే సెన్సస్ సంబంధిత ప్రశ్నలకు (హౌస్ లిస్టింగ్ డెమోగ్రాఫిక్స్) మీ కుటుంబ సభ్యుల ఆధారంగా సరైన సమాధానాలు ఇవ్వండి.దశ 6 (సబ్‌మిషన్ అండ్ ఎస్ఇ ఐడి): వివరాలన్నీ ఒకసారి సరిచూసుకుని సమర్పించు నొక్కండి. వెంటనే మీ మొబైల్‌కు ఒక కన్ఫర్మేషన్ మెసేజ్ ఎస్ఇ ఐడి (సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి) నంబర్ వస్తుంది. ఆ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరుచుకోండి.జనగణనలో అడిగే ముఖ్యమైన ప్రశ్నలు (మాస్టర్‌డాటా క్వశ్చన్స్)మీరు ఆన్‌లైన్‌లో ఫారమ్ నింపేటప్పుడు ఇళ్ల కుటుంబానికి సంబంధించి మొత్తం 31 ప్రశ్నలు అడుగుతారు. వాటిలో ముఖ్యమైనవి కింది పట్టికలో చూడవచ్చు: (వర్గం) అడిగే ప్రధాన ప్రశ్నలు (ముఖ్య ప్రశ్నలు) ఇంటి వివరాలు (హౌసింగ్)ఇంటినంబర్, గోడలు/పైకప్పు మెటీరియల్, సొంతమా/అద్దెక,గదులసంఖ్య.కుటుంబ వివరాలు (డెమోగ్రాఫిక్స్)మొత్తం సభ్యులు, యజమాని పేరు/లింగం, ఎస్సీ/ఎస్టీ/ఇతర కేటగిరి.మౌలిక సదుపాయాలు (సౌకర్యాలు) త్రాగునీటి వనరు, మరుగుదొడ్డి, వంట (ఎల్‌పిజి), విద్యుత్.ఆస్తులు/గ్యాడ్జెట్స్ (ఆస్తులు) ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, టెలివిజన్, ద్విచక్ర/నాలుగు చక్రాల వాహనాలు.ముగింపు మీరు ఆన్‌లైన్‌లో (స్వీయ గణన)వివరాలను విజయవంతంగానమోదు చేసినప్పటికీ, ప్రభుత్వ ఎన్యూమరేటర్ (గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది లేదా టీచర్) భౌతికంగా మీ ఇంటికి వస్తారు. అప్పుడు మీరు ఆన్‌లైన్ ద్వారా పొందిన ఎస్ఇ ఐడి నంబర్‌ను వారికి చూపిస్తే సరిపోతుంది . వారు తమ డివైజ్‌లో మీవివరాలను క్రాస్‌వెరిఫై చేసి ఫైన కన్ఫర్మేషన్ ఇస్తారు.హ్యాపీ సండే కార్యక్రమం లో చిన్నారుల నృత్యాలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం నిర్వహించే హ్యాపీ సండే కార్యక్రమంలో చిన్నా8, మ్యాజిక్ షోలు, ఆటపాటలతో ప్రజలను అలరించారు.ఈకార్యక్రమంలో రెవెన్యూఅదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, పట్టణ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,డి.పి.ఆర్.ఓ.శ్రీనివాస్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా హేమంత కేశవ్ పాటీల్ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అత్యంత ముఖ్యమని, ప్రతి అధికారి తన బాధ్యతలను నిబద్ధతతో, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకుమెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని ఆదేశించారు.జిల్లా అభివృద్ధికి సంబంధించి వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పాఠశాలల నాణ్యత, వైద్య సేవలమెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని,సమర్థవంతమైనపరిష్కార మార్గాలు కనుగొనడం తన విధానమని, జిల్లా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తానని హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు.

స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మరియు జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్‌జీపాటిల్ స్వీయ గణనను పూర్తి చేసుకున్నట్లు సూచించే అవగాహన గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించారు. ఈ గోడ పత్రిక ద్వారా స్వీయ గణన ప్రక్రియ పూర్తి చేసిన కుటుంబాలు తమ ఇళ్లవద్ద అతికించుకునే విధంగా రూపొందించారు.దీని ద్వారా ఇతరులకు కూడా ఈ కార్యక్రమంపై అవగాహన కలుగుతుందని, ఇంకా నమోదు చేయని వారు ప్రోత్సాహం పొందుతారని వారు తెలిపారు.

ఆవిర్భావ వేడుకలకు తరలిరండి

-బీఆర్ఎస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు పిలుపు

భూత్పూర్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు భూత్పూర్ మండల కేంద్రంలో ఈ నెల 27వ తేది సోమవారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు జెండావిష్కరణ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

వీరబ్రహ్మేంద్ర ఆలయ భూమి పూజలో పాల్గొన్న మహేందర్‌రెడ్డి

ఆలయానికి భూమి పూజ

పెద్దేముల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: అధ్యాత్మిక వాతావరణంతోపాటు సామాజిక ఐక్యతకు ఆలయాలు కేంద్రాలుగా నిలుస్తాయని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం కందనెల్లిగుట్టపై శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ శంకుస్థాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆలయ స్థలం కోసం తాను రూ. 10 లక్షలు విరాళం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తన ఎంఎల్‌సి నిధుల నుంచి ఆలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు అందిస్తామని ప్రకటించారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నేతలతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు, సర్పంచ్ యాదమ్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ వాజిద్, మాజీ యం పిటిసి మధులత శ్రీనివాస్‌చారీ, సంఘ అధ్యక్షులు పాండురంగ చారీ, కార్యదర్శి బాలు చారి పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలి

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని ఆలయ పౌండర్ బిచ్చప్ప అన్నారు. ఖాంజాపూర్ గుట్ట సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిదిలో డబుల్‌బెడ్ రూమ్ కాంట్రాక్టర్లు అమర్‌నాథ్‌రెడ్డి, ఆశన్నలు సిమెంట్ బెడ్ వేయించారు. ఈ సందర్భంగా ఆలయ పౌండర్ బిచ్చప్ప మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దాతల సహకారంతో ఆలయానికి కొత్త వెలుగులు రానున్నాయన్నారు. మరింతమంది దాతలు సమాజసేవకు, ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

సహాయం అందజేస్తున్న కౌన్సిలర్ అర్చన

ఆడబిడ్డ వివాహానికి చేయూత

మేడ్చల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ఓ పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఎల్లంపేట్ మున్సిపల్ 24వ వార్డు కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ పుస్తె, మట్టెలతోపాటు రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మున్సిపల్ పరిధి ఎల్లంపేట గ్రామానికి చెందిన రాగం పద్మశ్రీనివాస్‌ల కుమార్తె ప్రవళిక వివాహ నిశ్చయం అయ్యింది.

ఇంటి నిర్మాణానికి సిమెంట్ పంపిణీ

తలకొండపల్లి ఏప్రిల్ 26, ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో నిరుపేద ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఉచితంగా సిమెంటు పంపిణీ చేశారు. తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉపసర్పంచ్ కోటే శ్వర్ లఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రవి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక స్థోమత లేకపోవడంతో అతనికి ఆదివారం నాడు ఉప్పల ట్రస్ట్ నుంచి ఉచితంగా సిమెంటును అందజేశారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ ఉప్పల ట్రస్ట్ నుంచి ఎంతో మంది నిరుపేదలకు ఉచిత విద్యకు, కార్పొరేట్ ఆసుపత్రి కోసం వైద్య సహాయం, నిరుపేదల ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉప్పల ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ యాదవ్ ఉప సర్పంచ్ కోటీశ్వర్, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్ పోతుగంటి కుమార్, రవి కుమార్ పద్మ విటల్, కంటం మధు, బొజ్జం యాదయ్య, వెంకటయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

కుల్కచర్ల, ఏప్రిల్, 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పల కాపడుకుంటుంని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గత అదివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ అవరణలో డ్రోన్ ప్రారంభత్సోవంలో డ్రోన్ అపరేటింగ్ మిస్ ద్వారా కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ కాలుకు రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య చేతి వెలుకు సల్ప గాయాలు కావడంతో అదివారం డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులుతో కలిసి వెంకటయ్య గౌడ్‌ను,సర్పంచ్ చెక్కల తిరుపతయ్య పరమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్, మాజి ఎంపిటిసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు: కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : అహర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే అక్రిడేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన వారికి అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, జిఓ నెం.252 ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని అన్నారు. సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ చెన్నమ్మ, కమిటీ సభ్యులుగా శెట్టి రవిశంకర్, మల్లేశం, రఘు, ప్రహ్లాదచారి, పాపి రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన కలెక్టర్ దీపక్ తివారి

పట్టాలకెక్కుతున్న అభివృద్ధి పనులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 26 ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడలో అభివృద్ధి పనులు పట్టాలకెక్కుతున్నాయి. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సర్పంచ్ శ్వేత చంద్రబాబుగౌడ్ కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి సిసి రోడ్ల ఏర్పాటుకు రూ.30లక్షలు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణానికి రూ.12లక్షలు విడుదల అయ్యాయి. రూ.10 లక్షలతో నిర్మిస్తున్న మహిళ సమాఖ్య భవనం, రూ.12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడి భవనం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలో వీధి లైట్ల సమస్య పరిష్కారానికి కొత్తగా 36 విద్యుత్ స్తంభాలు, వివిధ కాలనీలలో ఐదు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. బీసి కాలని నుంచి కమ్మరిపేట, మంగలి గెరి నుంచి కమ్మరిపేట, కమ్మరిపేట నుంచి వెంచర్ వరకు మట్టి పోయించి రోడ్డు పనులు చేపట్టారు. చౌదరిగూడ గ్రామ పంచాయితీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు అవసరమని సర్పంచ్ శ్వేత చంద్రబాబుగౌడ్ తెలిపారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొకటిగా పరిష్కరిస్తున్నామని వివరించారు.

అంతర్గత మురుగుకాలువ పనుల దృశ్యం

సర్పంచ్‌పై దాడి ఘటనలో దోషులను శిక్షించాలి

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామ సర్పంచ్‌పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగ శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేద కుటుంబానికి చెందిన సర్పంచ్ బందయ్యపై అగ్రకులానికి చెందిన ఓ వ్యక్తి పథకం ప్రకారం దాడి చేయించారని ఆరోపించారు. గ్రామ సర్పంచ్‌గా బందయ్య ఎన్నిక కావడం జీర్ణించుకోలేక అతనిపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షురాలు శ్వేత, సర్పంచ్‌లు చంద్రశేఖర్, జంగయ్య, చందునాయక్, రాంచంద్రయ్య, నర్సింహులు, నీలయ్య, నాయకులు శివమౌళి, సత్యం, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చలివేంద్రంపల్లి రాజు

ఆమనగల్లు అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త: ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా లండం చిన్న జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో సంఘం ఫౌండర్ వంకేశ్వరం భీమయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈమేరకు నూతన కమిటీని ఎనుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షుడిగా లండం చిన్నజంగయ్య, ఉపాధ్యక్షులుగా వస్పుల సురేష్, వస్పుల రంజిత్, ప్రధాన కార్యదర్శిగా నాగిళ్ల లక్ష్మణ్, మీసాల రమేశ్, పుల్లారెడ్డి శ్రీశైలం, సహకార్యదర్శిగా ఎండీ అప్సర్, యడవల్లి రమేశ్, కోశాధికారిగా లండం గిరి, నేనవాత్ పవన్, సెక్రటరీ పాత్లావత్ రవి, మద్దేల నరేశ్, యువజన విభాగం సమన్వయ కర్తలుగా వడ్డెమోని శివకుమార్, తలారి శివకుమార్, వస్పుల శంకర్ తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు లండం చిన్నజంగయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాధించటానికి, ఆయన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లటానికి కృషి చేస్తానన్నారు.

స్నేహితుని కుటుంబానికి రూ. లక్ష సహాయం

తలకొండపల్లి ఏప్రిల్ 26, ప్రభాతవార్త: చిన్ననాటి స్నేహితుడు మృతితో కలత చెందిన మిత్రబృందం మానవత్వంతో బాధితుని కుటుంబానికి బాసటగా నిలిచింది. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బురముని నరసింహ ఈనెల 6న అనారోగ్యానికి గురై మృతి చెందాడు. నర్సింహకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి 2000-01 సంవత్సరంలో పదవ పదవ తరగతి బ్యాచ్ బృందం స్వచ్ఛందంగా లక్ష రూపాయలు అందజేసింది. చిన్న వయసులో అనారోగ్యానికి గురై మృతి చెందడం అతని కుటుంబానికి తీరని లోటుని స్నేహితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు.

పారిశుధ్య సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేస్తున్న కాలనీ అధ్యక్షుడు మన్యం

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని సుప్రభాత్ టౌన్‌షిప్ కాలనీ అధ్యక్షుడు గొబ్బరి మన్యం అన్నారు. పోచారం డివిజన్ కొర్రెముల పరిధిలోని సుప్రభాత్ టౌన్‌షిప్‌లో ఆదివారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కార్పోరేషన్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. భారత ప్రభుత్వం 94 రోజుల స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కాలనీలో చీపుర్లు చేతపట్టి పారిశుధ్య సిబ్బందితో కలిసి రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమని అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జి. మన్యం, సభ్యులు బంగారి రాజయ్య, టి. హరనాథ్, యం. రాజనర్సు, ఎస్. లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, చుక్కల నర్సయ్య, బి. మల్లయ్య, సర్జిత్ సింగ్, ఆలయ పూజారి బాస్కర శర్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంకు స్వాగతం పలుకుతున్న ఆమనగల్లు కాంగ్రెస్ నేతలు

కల్వకుర్తి డిపోకు అదనంగా 20 కొత్త బస్సులు

ఆమనగల్లు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాదు నుండి శ్రీశైలం వెళుతున్న పొన్నం ఆదివారం ఆమనగలు పట్టణంలో కొద్దిసేపు ఆగారు. టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికి మంత్రికి స్వాగతం పలికారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను విరమింపజేయడంలో మంత్రి చూపిన చొరవను కొనియాడుతూ ఆయనను సత్కరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరిక మేరకు కల్వకుర్తి డిపోకు అదనంగా 20 కొత్త బస్సులు కేటాయించినట్లు ఈ సందర్భంగా మంత్రి పొన్నం వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖ నుంచి కల్వకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, మైసిగండి మైసమ్మ దేవాలయం వద్ద ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని శ్రీనివాస్ గౌడ్ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, నాయకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఖరీమ్, సురేష్, అలీమ్ తదితరులు ఉన్నారు.

ఫ్యూచర్ సిటీతో కందుకూరుకు ఉజ్వల భవిష్యత్తు

కందుకూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్లేపల్లి బాలరాజ్, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి ఇలా ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణా నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి ఇంటికలను దూరం చేసిందని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచెన్ గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దెబ్బడగూడ గ్రామానికి 61 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని ఇందులో చాలావరకు నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకుంటుంటం అభినందనీయమన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతానికి మంచి భవిష్యత్తు రాబోతోందని ఫ్యూచర్ సిటీ ఈ మండల పరిధిలోనే ఏర్పాటు కాబోతుందని దానికి ప్రత్యేక ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోందని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీక్ ఆప్షన్స్ సభ్యులు సులేమాన్ వాడు మెంబర్లు ఆంజనేయులు, కందడి నరేష్, డి మమతా భాస్కర్, శ్వేతా విక్రం రెడ్డి, పి శేఖర్‌తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి

వాసవీ మాత జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

కలెక్టరేట్‌లో వాసవీ మాత జయంతి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏటా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా...క్రీడాల అభివృద్ధి శాఖ అధికారి సత్తార్, వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

4,230మంది రైతులకు రుణ మాఫీ

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీతో జిల్లెడు చౌదరిగూడ మండలంలోని 4,230మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. మండల వ్యాప్తంగా రూ.34 కోట్ల 83లక్షల 74 వేల 217 విడుదల చేయటంతో అన్నదాతలు వ్యవసాయ రుణాల నుంచి విముక్తి పొందారు.

డిజె నిర్వాహకులపై కేసు నమోదు

కేశంపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా సౌండ్ పొల్యూషన్ చేస్తున్న డిజె నిర్వాహకులు శివ, ఆపరేటర్ ముస్తాఫ్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ నరహరి తెలిపారు. కేశంపేట మండల పరిధిలోని నిర్దావెల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటల ప్రాంతంలో డీజే బృందాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజలకు ఎవరు అసౌకర్యం కల్పించినా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానిస్తున్న యాదిలాల్

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు సన్మానం

ఆమనగల్లు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్, ఎమ్మెల్సీ కోదండరాంను ఆమనగల్లు బార్ అసోషియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కోదండరాం పాత్రను కొనియాడుతూ ఎమ్మెల్సీ పదవితో ఆయన తగిన గుర్తింపు లభించిందని యాదిలాల్ హర్షం తెలిపారు. ఆదివారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి గణేష్ గౌడ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకున్నారు.

సాయం అందిస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకట్‌రామ్ దంపతులు

అనాథ చిన్నారులకు ఆసరా

ఆమనగల్లు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: తల్లిదండ్రులు, తోబుట్టువులను కోల్పోయి అనాథలుగా మారిన ముగ్గురు చిన్నారులను జల్‌పల్లి మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్ అక్కున చేర్చుకుని మానవత్వాన్ని చాటారు. ఆమనగల్లు మండలం సీతారంనగర్ తండా పరిధిలోని పులిగోనిపల్లి తండాకు చెందిన రాందాసునాయక్ తన భార్య, ఇద్దరు చిన్నారులను హత్య చేసి రిమాండ్‌పై జైలుకు వెళ్ళి అక్కడ ఆయన ఫిట్స్ వ్యాధితో మరణించిన విషయం తెలిసిందే. దీంతో ఆకుటుంబంలో మిగిలిన ముగ్గురు ఆడపిల్లలు అనాథలుగా మారి పోయారు. ప్రస్తుతం వారి జీవనం గడ్డు స్థితిలో ఉండడంతో జల్‌పల్లి మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్ తన సతీమణి రాజేశ్వరితో కలిసి ఆదివారం తండాలో బాధిత చిన్నారులను కలుసుకుని తన ఔదార్యాన్ని ప్రదర్శించారు. బాధితులకు రూ. 25వేలు నగదు, మూడు క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈసందర్భంగా తండావాసులు ఆదంపతులను అభినందించారు.

పరామర్శిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

ఆమనగల్లు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలం శంకర్‌కొండతండా సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ మాజీ మండలాధ్యక్షుడు మంఢ్లీ రాములుకు ఆదివారం పితృవియోగం కలిగింది. అతని తండ్రి మంఢ్లీ అంజయ్య అనారోగ్యంతో కన్నుమూసారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు మృతుని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సర్పంచ్ రాములుకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు తెల్గుమళ్ల జగన్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

మంత్రుల మేలు మరువలేం

మేడ్చల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: మేడ్చల్ బస్ డిపో కార్మికులు ఆదివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి వివేక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు అశ్వథామరెడ్డితో కలిసి వెళ్లిన నాయకులు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రుల మేలు మరిచిపోలేమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



మంత్రి పొన్నంను కలిసిన మేడ్చల్ డిపో కార్మిక నాయకులు

ఉద్యోగ సాధనకు ఉచిత శిక్షణా విప్లవం

గ్రామీణ యువతకు భరోసాగా సుంకిరెడ్డి

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : గ్రామీణ నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలుస్తూ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు విశేష ఆదరణ పొందుతున్నాయి. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండల కేంద్రాల్లో ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ కేంద్రాలను ప్రారంభించి గ్రామీణ యువతలో కొత్త ఆశలు నింపారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే కల ఉన్నా ఆర్థిక ఇబ్బందులు, సరైన శిక్షణా వసతుల లేమితో వెనుకబడుతున్న యువతకు ఈ కేంద్రాలు ఒక వరంగా మారనున్నాయి.

సేవా దృక్పథంతో ముందుకు..

సామాజిక సేవను లక్ష్యంగా పెట్టుకుని యువత భవిష్యత్తు కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం విశేషంగా ప్రశంసలు అందుకుంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవలేదని, కానీ అవకాశాల లేమే ప్రధాన సమస్యగా మారిందని గుర్తించిన ఆయన ఆ సమస్యకు పరిష్కారంగా మండల కేంద్రాల్లోనే ఉచిత శిక్షణ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉద్యోగం కోసం కష్టపడే ప్రతి యువకుడికి సరైన దిశానిర్దేశం, శిక్షణ, ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

పట్టుదలే విజయానికి మూలం

ఈ సందర్భంగా మాట్లాడిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామీణ నేపథ్యం, పేదరికం మన లక్ష్యాలకు అడ్డంకి కాకూడదు. అవకాశాన్ని అందిపుచ్చుకుని కష్టపడి సాధిస్తే పోలీస్ ఉద్యోగం సాధించడం అసాధ్యం కాదు. పల్లెల్లోని యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ శిక్షణ కేంద్రాల ద్వారా రాబోయే రోజుల్లో వందలాది మంది యువత ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ సాధనకు సమగ్ర శిక్షణ

ఈ కేంద్రాల్లో కేవలం రాత పరీక్షకు మాత్రమే కాకుండా శారీరక దారుఢ్యం, పరుగు సాధన, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, మాక్ టెస్టులు వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. పట్టణాల్లో లక్షలు ఖర్చు పెట్టి పొందే శిక్షణను గ్రామీణ యువతకు ఉచితంగా అందించడం ద్వారా సుంకిరెడ్డి ఒక సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్టే అయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గ్రామీణ యువతలో నూతనోత్సాహం...

ఈ శిక్షణ కేంద్రాల ప్రారంభంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని యువతలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఉద్యోగ సాధనపై ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు, కష్టపడితే లక్ష్యం చేరుకోవచ్చనే నమ్మకం బలపడుతోంది. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ యువత భవిష్యత్తును మలిచే దిశగా కీలక అడుగుగా

మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

క్రీడా శిక్షణా శిబిరంలో పాల్గొన్న యువకులు